బొమ్మ పిస్తోల్‌తో బెదిరించి చోరీ

శేరిలింగంపల్లి, డిసెంబర్ 16: తాను పనిచేసిన రెస్టారెంట్ నుంచి తీసేశారని కక్ష పెంచుకున్న ఓ యువకుడు మరో స్నేహితుడితో కలిసి బొమ్మ పిస్తోల్‌తో బెదిరించి చోరీకి పాల్పడ్డారు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన శుభం కుమార్ జెనా, బిశ్వజిత్ పండా యూసుఫ్‌గూడలో నివాసముంటున్నారు. శుభంకుమార్ జెనా గచ్చిబౌలి నాలెడ్జిసిటీలోని టీవర్ బార్ అండ్ రెస్టారెంట్‌లో పనిచేసి మూడు నెలల క్రితం శుభంకుమార్ జెనా పని తీరు బాగాలేదని యాజమాన్యం తీసేశారు. అదే సమయంలో బిశ్వజిత్ పండా ఉద్యోగం కూడా పోవడంతో ఇద్దరు ఖాళీగా ఉన్నారు. దీంతో టీవర్ బార్ అండ్ రెస్టారెంట్‌పై కోపంతో రగిలిపోయిన శుభంకుమార్ బార్ అండ్ రెస్టారెంట్‌లో చోరీ చెయ్యాలని స్నేహితుడు బిశ్వజిత్ పండాతో కలిసి పథకం రచించాడు. ఓ బొమ్మ పిస్తోలును కొనుగోలు చేసి ఈనెల 9న ఉదయం 6 గంటల సమయంలో శుభంకుమార్, బిశ్వజిత్ పండా ముఖాలకు ముసుగులు ధరించి సెక్యూరిటీ గార్డును బెదిరించి స్టోర్ రూంలో బంధించారు. కౌంటర్ తాళాలు తీసుకొని లాకర్‌లో ఉన్న రూ. 4.50 లక్షల నగదు, ఐప్యాడ్, ల్యాప్‌టాప్‌లు ఎత్తుకొని ఉడాయించారు. రెస్టారెంట్ యజమాని శ్యామ్ అనిరుద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఒడిశాకు వెళ్తున్న శుభంకుమార్‌ను సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బిశ్వజిత్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పదో అంతస్తు నుంచి పడి కూలీ మృతి

దుండిగల్,డిసెంబర్16: వాటర్ క్యూరింగ్ చేస్తున్న ఓ వలస కూలీ పదో అంతస్తు నుంచి కింద పడి చనిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ బెంగాల్‌లోని కలితాలకు చెందిన చందన్‌దాస్(55 నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి సింహపురి కాలనీలో నిర్మాణంలో ఉన్న వైటాలిటీ ఇంజినీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ (వీఈసీ) సంస్థకు చెందిన ఎవాలన్ విస్టాస్ అపార్ట్‌మెంట్‌లో కూలి పనులు చేస్తూ అక్కడే నివాసముంటున్నాడు. సోమవారం ఉదయం చందన్‌దాస్ 10వ ఎవలాన్ విస్టాస్ అపార్ట్‌మెంట్ 10వ అంతస్తులోని ప్లాట్ నంబర్ 1007లో గోడలకు వాటర్ క్యూరింగ్ చేస్తూ కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. బాచుపల్లిలోని ఓ ప్రైవేట్‌కు తీసుకెళ్లగా వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే చందన్‌దాస్ మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూర్తయిన గ్రూప్-2 పరీక్ష

సుల్తాన్‌బజార్,డిసెంబర్ 16: రెండో రోజుతో గ్రూప్ 2 పరీక్ష పూర్తయింది. హనుమాన్‌టెక్డీలోని ప్రగతి మహావిద్యాలయం, జాంబాగ్‌లోని వివేక్ వర్ధిని డిగ్రీ కళాశాలలో పరీక్ష సజావుగా కొనసాగింది. ఈ సందర్భంగా సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి నేతృత్వంలో ఎస్ఐ శ్వేత, ఎస్ఐ మధుసూదన్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు చేపట్టారు. ప్రగతి మహా విద్యాలయం కళాశాల కేంద్రంలో 384 మంది అభ్యర్థులకు గాను 157 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా 227 మంది గైర్హాజరయ్యారు. వివేక్ వర్ధిని డిగ్రీ కళాశాలలో 528 మంది అభ్యర్థులకు గాను 157 మంది పరీక్ష రాయగా 371 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని సుల్తాన్ బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్ కుమార్

కోరిక తీర్చలేదని చంపేశాడు..

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16: కోరిక తీర్చలేదని ఓ వ్యక్తి మహిళను బండరాయితో తలపై బాది హతమార్చాడు. బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్ సోమవారం వివరాలను వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం గాజులకొత్రిక ప్రాంతానికి చెందిన గజ్జల నరేశ్ చింతల్‌లోని పుట్‌పాత్‌లపై పడుకొని రోజువారి దినసరి కూలీ పనులు చేస్తూ వచ్చిన డబ్బులతో మద్యం తాగి చెడు అలవాట్లకు బానిసయ్యాడు. కాగా కుత్బుల్లాపూర్ చౌరస్తా సమీపంలోని హెచ్‌ఎంటీ మైదానం పుట్‌పాత్‌పై ఉంటున్న పద్మ(45) కొద్ది రోజుల నుంచి ఇక్కడే యాచకురాలిగా ఉంటూ వేశ్యగా మారి పుట్‌పాత్‌పైనే సంచారం కొనసాగిస్తుంది. ఈ నెల 10న పద్మ నరేశ్ కండ్ల ముందటే మరో వ్యక్తితో హెచ్‌ఎంటీ జంగల్‌లోకి వెళ్లింది. తిరిగి వచ్చాక నరేశ్ తన కోరికను తీర్చాలని కోరడంతో నిరాకరించి మందలించింది. కోపం పెంచుకున్న నరేశ్ అదే రోజు రాత్రి పుట్‌పాత్‌పై నిద్రిస్తున్న పద్మను సిమెంట్ రాయితో తలపై విచక్షణ రహితంగా దాడి చేసి చంపేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్, ఎస్ఐ ఆర్.ప్రేమ్‌సాగర్, కానిస్టేబుల్ నరేశ్, రవి ఉన్నారు.

డ్రగ్స్ ముఠా అరెస్ట్

మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు సరఫరా

రూ. 1.25 కోట్ల నల్లమందు స్వాధీనం

పోలీసుల అదుపులో నిందితులు

సిటీబ్యూరో, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ): మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు నల్లమందును తరలిస్తున్న రాజస్థాన్ గ్యాంగ్‌ను ఎల్బీనగర్ ఎస్ఓటీ, మీర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుంచి రూ. 1.25 కోట్ల విలువైన నల్లమందును స్వాధీనం చేసుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. సోమవారం ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజస్థాన్‌కు చెందిన మంగిలాల్ అలియాస్ మంగిలాల్ భిష్ణోయ్ జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి స్టీల్ అండ్ రెయిలింగ్ పనులు చేస్తున్నాడు. సంపాదన సరిపోకపోవడంతో తమ స్వస్థలానికి చెందిన వారితో కలిసి డ్రగ్స్‌ను తెచ్చి విక్రయించాలని ప్లాన్ చేశాడు. 2023లో మంగిలాల్ భిష్ణోయ్ రాజస్థాన్ నుంచి హెరాయిన్ తీసుకువస్తూ హయత్‌నగర్‌లో ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ఘటనలో మరో ఇద్దరు కూడా అరెస్టయ్యారు. బెయిల్‌పై బయటకు వచ్చిన తరువాత మంగి లాల్ దాక, భీర రామ్ దాక, శంకర్‌లాల్, శ్రావణ్‌తో కలిసి ఒక ముఠాను ఏర్పాటు చేశాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన పింట్ అలియాస్ మోహన్‌సింగ్‌తో మాట్లాడి 53.5 కిలోల పప్పీ స్ట్రా(నల్లమందు)ను హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు. మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నాదర్‌గుల్ అశోక్‌రెడ్డినగర్‌లో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారనే సమాచారంతో ఎల్బీనగర్ ఎస్ఓటీ డీసీపీ మురళీధర్ నేతృత్వంలోని బృందం దాడి చేసి ముఠాను పట్టుకుంది. గసగసాల నుంచి తయారు చేసేది నల్లమందు. దీనిని నీళ్లలో, నిమ్మ రసం, ఛాయ్‌లలో కలుపుఒకని తాగుతుంటారని, ఇది ఆరోగ్యానికి హానికరమైన డ్రగ్ అని సీపీ తెలిపారు. ఎస్ఓటీ అధికారులు, మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

ముంబై టు హైదరాబాద్..

ముంబై నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్‌ను తీసుకువచ్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఒక కార్ డ్రైవర్‌ను ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. అదనపు డీసీపీ అందె శ్రీనివాస్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ కడపకు చెందిన షేక్ మహ్మద్ హనీఫ్, చాందీపీర్ అనే చిన్ననాటి స్నేహితుడి సలహాతో డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడు. ముంబై వెళ్లి అక్కడ విక్కీ, రోహిత్ అనే వ్యక్తుల వద్ద నుంచి రూ. 3500 గ్రాము చొప్పున ఎండీఎంఏ డ్రగ్స్ కొని హైదరాబాద్‌లోని కార్ఖానా, ధోబీఘాట్ ప్రాంతంలో కస్టమర్ల కోసం వేచి చూస్తున్నాడు. విశ్వసనీయ సమాచారంతో ఇన్‌స్పెక్టర్ నాగార్జున టీమ్ నిందితుడిని పట్టుకొని 13.9 గ్రాముల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంది.

నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం పట్టివేత

సిటీబ్యూరో, డిసెంబరు 16 (నమస్తే తెలంగాణ): మధ్యప్రదేశ్ నుంచి తక్కువ ధరకు తీసుకువచ్చిన మద్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా నగరంలో విక్రయిస్తున్న ఆరుగురు నిందితులను సోమవారం అరెస్టు చేశారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చెంగిచర్ల ప్రాంతానికి చెందిన తరుణ్‌వర్మ మధ్యప్రదేశ్ నుంచి ఎండీపీఎల్ నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ తక్కువ ధరకు తీసుకువచ్చి నగరంలో అధిక ధరలకు సరఫరా చేస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు తరుణ్‌వర్మ కారును తనిఖీ చేయగా 40 నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్లు లభించాయి. నిందితుడిని విచారించగా రాజేంద్రనగర్‌కు చెందిన సురేందర్, షేక్‌పేటకు చెందిన క్రాంతి, ఎస్ఆర్‌నగర్‌కు చెందిన నాగార్జున, రవీందర్‌గౌడ్, నాగరాజులు అక్రమ మద్యం సరఫరా చేస్తున్నట్లు వెల్లడించాడు. నిందితులను అరెస్టు చేసి రూ.2.5లక్షల విలువ చేసే 157 నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్లతో పాటు రెండు కార్లు, ద్విచక్రవాహనం, ఆరు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అధిక వడ్డీలు ఇస్తానంటూ బురిడీ

రూ. 3 కోట్లతో ఉడాయించిన కిలాడీ లేడీ

బంజారాహిల్స్, డిసెంబర్ 16: అధిక వడ్డీలు ఇస్తానంటూ మహిళలకు బురిడీ.. వ్యాపారంలో పెట్టుబడి పెడితే భారీగా లాభాలంటూ అనేకమందిని మోసం చేసిన కిలాడీ లేడీతో పాటు ఆమెకు సహకరించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ బాధితులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే... అమరావతి ప్రాంతానికి చెందిన కొడాలి శ్రీలక్ష్మి వెంకటేశ్వరనగర్ బస్తీలో అద్దె ఇంట్లో ఉంటోంది. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో కాల్ సెంటర్‌లో పనిచేసే ఆమె అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు బస్తీలోని మహిళలతో సన్నిహితంగా ఉంటుంది. తాను అద్దెకు ఉంటున్న ఇంటి యజమాని పద్మ కుమార్తెకు మెడికల్ సీటు వచ్చిందని రూ.2కోట్ల దాకా ఖర్చవుతుందని నమ్మించి అధిక వడ్డీ ఇప్పిస్తానంటూ పలువురు మహిళల వద్దనుంచి రూ.2 నుంచి 10 లక్షల దాకా వసూలు చేసింది. తన కొడుకు ఇంజినీరింగ్ ఫీజు కోసమని, తన భర్త పెట్టబోయే ఫ్యాక్టరీలో పెట్టుబడి పెడితే పెద్ద ఎత్తున లాభాలు వస్తాయంటూ నమ్మించి లక్షలాది రూపాయలు వసూలు చేసింది. ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద డబ్బులు వసూలు చేసిన కొడాలి శ్రీలక్ష్మి, ఆమె భర్త సత్యప్రసాద్ వ్యవహారం ఇటీవల బయటకు రావడంతో బాధితులు ఆమెను నిలదీశారు. జనవరిలో డబ్బులు మొత్తం తిరిగి ఇస్తానంటూ కొంతమందికి చెక్కులు రాసి ఇచ్చి 15రోజుల క్రితం ఇంటికి తాళం వేసి ఉడాయించింది. చెక్కులను కొంతమంది బ్యాంకులో వేయగా బౌన్స్ అయ్యాయి. మోసపోయినట్లు గుర్తించిన సుమారు 20 మంది బాధితులు సోమవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ బస్తీలో సుమారు రూ.3 కోట్లకు పైగా వసూలు చేసిందని బాధితులు ఆరోపించారు.

నిందితురాలు కొడాలి శ్రీలక్ష్మి (ఫైల్)

భూదాన్ భూములపై కేసు

సిటీబ్యూరో, డిసెంబర్ 16(నమస్తే తెలంగాణ) : భూదాన్ భూముల వ్యవహారంపై రాచకొండ పోలీసులు కేసు నమోదు చేశారు. భూముల లావాదేవీలపై జరిగిన అవకతవకలపై విచారించనున్నట్లుగా రాచకొండ సీపీ సుధీర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. మహేశ్వరం తహసీల్దార్ ఫిర్యాదు మేరకు పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారంలో దర్యాప్తు జరుగుతుందని, లోతైన విచారణ తర్వాత మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. భూదాన్ భూముల రికార్డులను పరిశీలిస్తున్నామని, భూదాన్ భూముల కేసును ఈడీ కూడా దర్యాప్తు చేస్తుందని సీపీ పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326616

CHITS & DEPOSITS

★Regd. Chits: 5L, 10L, 15L, 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899. NT-326882

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-326901

PLOT FOR SALE

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420. NT-326810

★Limited Offer: కేవలం 2,75,000 రూ.లకు 121 Sq.yards (Gunta) Aleru కొలనుపాక దగ్గర 4 మామిడి చెట్లు, G + Community Free Maintain with Registration, 5 Sarees Free. Contact: 8121107121. NT-337704

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146. NT-326617

FLAT FOR SALE

★Sai Teja Challa Elite, Thukkuguda Beside HP Petrol Bunk Line, E, W, N/F 2 & 3BHK (1150 & 1895 S.Ft.), No GST & Ready to move. 8008747444 / 9010047444. New Year Offer Price. NT-327353

HOUSE FOR SALE

★Tukaram Gate, Near Rio Point Hotel, 58 Sq.yds., G+3 House for Sale @ 1.10 Cr. Negotiation. Rent Coming 28K. Contact: 9966901862 / 9246967172. NT-326911

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "BLUE DART" కొరియర్ సంస్థకు ''డెలివరీ బాయ్స్'' కావలెను. Own వెహికల్ + Driving Licence must. Contact: 7287866961. NT-339206

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + ఫుడ్ + వసతి. స్టేషన్ నుండి లేదా గ్రామ సర్పంచ్ నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J.Murthy, 9849079995, 7386173670. NT-339207

TRAINING

★ఫొటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటివద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: +91 7382075928. NT-339338

CHANGE OF NAME

★BOJJA VENKATA LAKSHMI, D/o. Arjuna Rao, Resident of Flat No. 702, ACE Atlantis, Khajaguda, Hyd. have Changed My Name to KATABATHINA LAKSHMI, W/o. Katabathina Rama Rao. NT-337710

★I, GUNDEYPURI SOMA LAKSHMI, W/o. Kancharla Pardhasaradhi, R/o. H.No.2-3-57/52, New Shanthi Nagar, Uppal Mandal, Medchal-Malkajgiri District, Telangana State-500 039, India. Changed My Name as KANCHARLA LAKSHMI, W/o. Kancharla Pardhasaradhi. NT-1575

★I, M. AMARNATH, S/o. Muthyala Janaiah, R/o. 16-55/1, Suma Residency, Vill & M: Medipally, Medchal-Malkajgiri District-500 098. Spelling mistake in Passport as per Aadhaar, PAN Card Surname MUTHYALA JANAIAH is correct. Surname MUTHYALA Change in Passport. NT-326619

★I, RAMESH SHARMA alias BHARTESH SHARMA, S/o. of Late Brigu Nath Sharma, R/o. H.No. 29-1409/3, Deendayal Nagar, Near Ganesh Temple, Neredmet, Malkajgiri, Hyd-56, Telangana, have Changed My Name as RAMESH SHARMA. NT-337709

★I, PITAM SURESH, S/o. P. Ayodhya, R/o. H.No. 45-160/1/173, Durga Nagar, Moulali, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District-500 047, TG. have Changed My Name from PITAM SURESH (Old Name) to PEETAM SURESH (New Name) for all future purpose. NT-326917

LOST

★I, DOMMETI VENKATA NAGA SHASHANK, R/o. Plot No. C-776, 2nd Floor, NGOs Colony, Near Govt. Hospital Road, Vanasthslipuram, Hyderabad-500 070, have Lost My Passport No: P0541873, Date of issued: 05/04/2016. If found, please return. Contact Number: 9949078081. NT-07046

LOST

★I, GAVVA NAGAPADMINI REDDY, GPA Holder of GAVVA SAI LAKSHMI, do hereby inform the General Public that Original Registered Sale Deed Dated 15-04-1986, being Document No: 981/1986 (Registration Date: 17-04-1986) of Book I, Volume No. 841 at Pages 201 to 208 of the Office of the Sub-Registrar, Khairtabad, Hyderabad, has been Lost. If anyone finds it, kindly Contact me on: 9100222047. NT-99307

★I, SALEEM DHANANI, S/o. Badruddin Dhannani, H.No. 4-1-971/97/4/4E, Trevani Complex, Tilak Road, Abids, Hyd. My Daughter Shanaya Dhanani has Lost Passport Number: "C4577639" while shifting to house at Abids. If found, Call: 9441858840. NT-337709

★I, NALLAPARAJU MOHANA, W/o. NGK Raju, R/o. Miyapur, Hyd. have Lost My Original Passport No: B0641757 has been Lost by Miyapur Xerox Shop. If found anyone, pls. Call: 9908228888. NT-326917

★I, VEGINATI MADHU, S/o. V.Ranga Rao, R/o. H.No. 16-31-129/130/301, KPHB Clny., Hyd-500 085, TG. have Lost My Original Passport (N5987012), while travelling. If found anyone, Call: 9394777177. NT-326917

★I, PATLOLLA PRADEEP REDDY, S/o. Patlolla Narasimha Reddy, R/o. H.No. 2-89, Chevella, Kowkuntla, K.V. Ranga Reddy-501 503, TG. have Lost My Original Passport bearing No: U7566472, while traveling at Masabtank. If found anyone, pls. Call: 9989999789. NT-326917

★I, UMA DAS, D/o. Pisi das, R/o. H.No. Shillong-Shella-, Saitsohpen, Cheerrapunjee, East Khasi Hills, Cherrapunjee, Meghalaya State-793 108. That I Lost My Original Indian Passport No: S4890632 on 15-12-2024 at Shamshabad Bus Stop area. If any found, please Call: 8257940385. NT-327128

పోయినవి

★నేను, పోలోజు నవీన్ కుమార్, S/o. పోలోజు శంకర్, తుర్కయాంజాల్. నా బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ A.P. మార్క్స్ మెమో & TC కమ్ పాస్ సర్టిఫికేట్ Reg. నెం: 0937101616ను తుర్కయాంజాల్ నుండి చైతన్యపురికి ప్రయాణిస్తున్నప్పుడు పోగొట్టుకున్నాను. దొరికితే సంప్రదించండి: 6302199406. NT-326618

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు మరిన్ని మార్గం... మరియు "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | అమీర్‌పేట్, మైహోమ్‌భూజా : 9182777126

మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

తమ్ముడి చేత చోరీ చేయించిన అన్న

బంజారాహిల్స్,డిసెంబర్ 16: ఆభరణాల షాపులో కస్టమర్‌లాగా వచ్చి అక్కడ పనిచేస్తున్న వ్యక్తి దృష్టి మరల్చి ఆభరణాలతో ఉడాయించిన ఘటన ఫిలింనగర్ పీఎస్ పరిధిలో రెండ్రోజుల క్రితం జరిగింది. సీసీ పుటేజీని పరిశీలించిన పోలీసులు నిందితులను పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. టోలీచౌకి ప్రధాన రహదారిపై ఉన్న బ్లూ స్టోన్స్ జ్యువెలరీ స్టోర్‌లో మూడు రోజుల క్రితం కస్టమర్‌లాగా వచ్చిన ఓ వ్యక్తి తనకు బంగారు కడియం, లేడీస్ కోసం బ్రాస్‌లెట్ కావాలని సేల్స్‌మెన్‌కు చెప్పాడు. సేల్స్‌మెన్ 4.2 తులాల కడియాన్ని, 1.8 తులాల బ్రాస్‌లెట్‌ను తీసుకువచ్చాడు. సేల్స్‌మెన్ దృష్టి మరల్చిన ఆగంతకుడు బంగారు ఆభరణాలతో పరుగులు తీశాడు. షాపు నిర్వాహకులు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు ప్రారంభించారు.

సైగతో అనుమానం..

షాపులోని సీసీ పుటేజీని పరిశీలించిన ఫిలింనగర్ క్రైం పోలీసులకు షాపులోని సిబ్బందిలో ఓ వ్యక్తి వ్యవహారశైలిపై అనుమానం వచ్చింది. సేల్స్‌మెన్ సైగ చేసినట్లు సీసీ పుటేజీలో కనిపించింది. చోరీకి ముందు షాపులోని సిబ్బందిని సదరు సేల్స్‌మెన్ పక్కదారి పట్టించినట్లు గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా వ్యవహారం మొత్తం బయటపడింది. చోరీకి పాల్పడిన వ్యక్తి టోలీచౌకిలో నివాసం ఉంటున్న ఎండీ అజరుద్దీన్ అని, షాపులో పనిచేస్తున్న సేల్స్‌మెన్ ఎండీ జహీరుద్దీన్‌కు తమ్ముడని తేలింది. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేసి వారిపద్దనుంచి 6 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

నిందితులు జహీరుద్దీన్, అజరుద్దీన్

నేటి నుంచి 21 వరకు ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో నేటి నుంచి 21 వరకు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం హకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య విగ్రహం వరకు విస్తరించి ఉన్న ప్రధాన మార్గాల్లో ఈ ఆంక్షలు ఉంటాయని పేర్కొన్నారు. సమాచారం కోసం ట్రాఫిక్ హెల్ప్ లైన్ 9010203626, లేదా https://twitter.com/hydtp ద్వారా సమాచారాన్ని అప్‌డేట్ చేస్తామని వెల్లడించారు.

పాతకక్షలతో స్నేహితుడి హత్య

మల్కాజ్‌గిరి, డిసెంబర్ 16: పాత కక్షలతో స్నేహితుడిని హత్య చేసిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. ఇందిరానగర్‌కు చెందిన సందీప్ సెంథిల్‌కు స్థానికంగా కొంతమంది స్నేహితులు ఉన్నారు. గతంలో వీరి మధ్య జరిగిన గొడవతో వారు సందీప్ మీద కక్ష పెంచుకున్నారు. ఆదివారం రాత్రి ఇద్దరు స్నేహితులు సందీప్ ఇంట్లోకి బలవంతంగా లోపలికి వెళ్లి కత్తులతో విచక్షణ రహితంగా దాడి చేశారు. గాయపడిన సందీప్‌ను చికిత్స కోసం గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్రాంచి: కూకట్‌పల్లి

Z.O: ఇనెం.4-3-448 నుండి 460 & 465 నుండి 468, 1వ అంతస్తు, వినూత్న పిట్టీస్ మజెస్టీ, గోపాల్ బాగ్ బ్యాంక్ వీధి సమీపాన, కోఠి, హైదరాబాద్.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1))

(స్థిరాస్తుల కొరకు సెక్షన్ 13(4)క్రింద)

దిగువ సంతకందారు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత **శ్రీ గుల్లి స్టీఫెన్ మరియు శ్రీ గుల్లి సామ్యుయెల్‌కు 09-10-2024 తేదీనాటి డిమాండ్ నోటీసు** జారీ చేసి నోటీసులో తెలిపిన మొత్తం **రూ.3,14,29,906/- (మూడు కోట్ల పద్నాలుగు లక్షల ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల ఆరు రూపాయలు మాత్రమే) ప్లస్ డీఫాల్ట్ అయిన తేదీనుండి సాధారణ రేటున లెక్కించని వడ్డీ** మరియు ఇతర ఖర్చులు మరియు వ్యయాలతో సహా తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నాం.

రుణగ్రహీతలు సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ